# శారద పెళ్ళి......

రచన :
శ్రీ గంటేడ గౌరునాయుడు,

పరంధామయ్య గారూ! అన్నివిధాలా మీ అమ్మాయి నచ్చింది. యిక కట్నకానుకల విషయాని కొస్తే! మీకు తెలియందేముంది? అబ్బాయి తాలూకాఫీసులో గుమాస్తా! పైరాబడి. అమ్మాయి బాగా సుఖపడుతుంది, యీ రోజుల్లో పదోక్లాసు చదువుకున్న కుర్రాడికి పదివేలు పైనే యిస్తున్నారు. మొన్న వీరఘట్టం వారు కబురు పంపారు. పదిహేను వేలిస్తామని. లాంచనాలు కూడా అని ఆగి, చుట్ట వెలిగించాడు పెళ్ళికొడుకు తండ్రి .

పెళ్ళికొడుకు,

సోడా బుడ్డి కళ్ళద్దాలు లోతుకు పోయిన దవడలు నల్లగా సన్నగా ఒక అరసెకెండ్ అతని మీద ఏ ఆడపిల్లా దృష్టినిలిపి వుంచలేదు. అంత అందంగాడతనిది. ఖరీదైనవైనా ఒంటిమీద దుస్తులు వెలవెలాబోతున్నాయి.

తన అందం మీద అంతనమ్మకమున్న అతగాడు. 'పిల్ల' నచ్చలేదు అని అనగలుగుతున్నాడంటే అది యీ దేశంలో పుట్టిన అమ్మాయిల దౌర్భాగ్యం.

పరంధామయ్య ఆలోచనలో పడ్డాడు. ఏదో వుద్యోగం చేస్తున్నాడనే తప్ప ఏవిధంగానూ అమ్మాయికి అబ్బాయి తగడు. కానీ వచ్చిన సంబంధాలన్నీ తిరగ్గొడితే? ఒక్క నిమిషం అని యింట్లోకి వెళ్ళాడు.

అమ్మాయ్ శారదా! పెళ్ళికొడుకును చూశావుగా!

నువ్వు చూశావుగా నాన్నా.

అది కాదమ్మా!

ఏది కాదు నాన్నా! నీవు తీసుకు వచ్చిన ప్రతివారి ముందూ తలవంచి కూర్చుంటున్నాను. వాళ్ళ చూపులు సూదుల్లా గుచ్చుతుంటే భరిస్తూ ఓర్చుకుంటున్నాను. నీ యిష్టం ఎవరికి కట్టబెడతావో నీవే నిర్ణయించుకో తలవంచడానికి సిద్దంగా వున్నాను.

కూతుర్ని ఏమీ అనలేక బయటకు వచ్చాడు పరంధామయ్య. చూడండి మేమంతా ఏదో ఒక నిర్ణయం తీసుకుని మీకు కబురు చేస్తాం అన్నాడు వినయంగా, వచ్చిన వారిని సమాధానపరిచి సాగనంపాడు గౌరవంగా.

$ $ $

పరంధామయ్య రిటైర్డ్ టీచర్, యిద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు చేసేడు పెద్ద మొత్తాలిచ్చి చివరిది శారద. శారదను ఇంటర్ వరకూ చదివించాడు. టీచర్ ట్రైనింగ్‌కు పంపించాలనుకున్నాడు కానీ, అదే సమయంలో భార్య జబ్బుతో మంచం పట్టడంతో శారద వంటల ట్రైనింగులోనూ, తల్లి పరిచర్యల్లోనూ మునిగిపోయింది. జబ్బునయం కాకుండానే కన్నుమూసింది. పరంధామయ్యకు అప్పు మిగిల్చి, పరంధామయ్య భార్య కాంతమ్మ.

ఉన్న యింటిని తెగనమ్మి శారద పెళ్ళి జరిపించి. స్వగ్రామంలో తాతల తండ్రుల నాటి, చిన్న పూరింటిలో స్థిరపడాలనే ప్రయత్నంలో వున్నాడు. పరంధామయ్య.

బట్టల షాపులోంచి వస్తూంటే హాలో అన్న పిలుపు వినిపించి తల ఎత్తి చూసింది శారద.

మీరు! అంది సందేహంగా! పలకరించిన యువకుణ్ణి చూసి.

మరిచిపోయారా! నాపేరు 'రాంబాబు'.

ఓ! మీరా! సంవత్సరంలో కొంచం లావయ్యారు. గుర్తు పట్టలేక పోయాను.

రాంబాబు అంత తొందరగా మరుపుకు వచ్చే మనిషికాదు. అందుకు కారణం. అతడు కట్నం లేకుండా శారదను పెళ్ళి చేసుకుంటాననడం.

ఆరోజు! సాయంత్రం!

యిద్దరు యువకులు వచ్చి,

ఏమండీ! నాన్నగారున్నారా! అని అడిగారు.

ఆ! పిలుస్తానుండండి, లోనికి వెళ్ళి తండ్రిని పిల్చుకువచ్చింది శారద.

'ఏమోయ్ గోపాలం' ఏమిటీ విశేషం. యీ అబ్బాయెవరు?

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనీన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

వీడు నా ఫ్రెండ్ రాంబాబు, మావూరే. వూళ్ళోనే స్కూల్లో టీచర్.

నమస్తే! రాంబాబు చేతులు జోడించాడు.

చూడండి పరంధామయ్యగారూ! మా వాడిది అభ్యుదయభావాలు, కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకోవాలన్నది వాడి ఆశయం.

అమ్మాయి! అదే! మీ అమ్మాయి శారదను. ఏదో పెళ్ళిలో చూశాడట, అమ్మాయి పాటకూడా విన్నాడట. అంతే! ఆరాతీశాడు.



"పంసంటికాపరానికి 12 సూత్రాలు"

చిత్రంలో

సుమన్ - విజయశాంతి.

ఒక నిర్ణయానికి కూడా వచ్చాడు. అమ్మాయీ మీరూ యిష్టపడితే –

అని చూశాడు గోపాలం పరంధామయ్య వేపు. రాంబాబు చూపులు యింటిద్వారం వేపు. శారద యింట్లోంచి అన్నీ వింటోంది. పరంధామయ్యకు ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంది.

పరమకిరాతకుడైన మార్వాడీ! 'అప్పుతీర్చనక్కర్లేదు కొంత డబ్బిస్తాను ఖర్చు పెట్టుకో' అంటే ఎలావుంటుందో అటువంటిస్థితి. అదీ యీ రోజుల్లో 'కట్నం లేకుండా పెళ్ళి' అద్భుతం కాదూ మరి శారద కాఫీలు తెచ్చి యిచ్చింది.

మాష్టారూ మీరు మీ నిర్ణయం తెలియజేస్తే సంతోషిస్తాం అన్నాడు రాంబాబు.

అలాగే బాబూ ఏవిషయమూ గోపాలానికి చెబుతాను.

వెళ్ళిపోయారు గోపాలం రాంబాబు. శారద మనసులో రాంబాబు చోటు చేసుకున్నాడు. అతడి ఆశయానికి శారద మనసు పొంగిపోయింది. అందగాడూ, సమర్థుడూ, మంచి ఆశయాలున్న వాడు భర్తగా లభించబోతున్నాడంటే, ఏ ఆడపిల్ల ఆనందించకుండా వుండగలదు! అయితే శారదకు ఆ ఆనందం ఏమాత్రమూ మిగలకుండా పోయింది కొద్ది రోజుల్లోనే.

♦ ♦ ♦

కట్నం తీసుకోకుండా చేసుకుంటానని గొప్పలు చెప్పింది అందుకే నన్నమాట. పెద్ద ఆదర్శపురుషుడిలా ఫోజు. వాడి మాయమాటలు నమ్మి పెళ్ళి జరిపిస్తే బంగారంలాంటి పిల్ల భవిష్యత్తేమయ్యుండేది! కేక లేసుకుంటూ వచ్చాడు.

## ... అమ్మ ...

★

అమ్మ లేని నేను –
రెక్కలు తెగిన పక్షిని,
తీగ తెగిన వీణను.

తల్లి లేని నేను –
దారం తెగిన గాలిపటాన్ని,
దారి తెలియని బాటసారిని –
నూనె లేని దీపాన్ని,

జీవం లేని రూపాన్ని.
అమ్మ అనే ఆ భావనే –
నా మదిలే రేగే ఆవేదన.

ఆమెను చూడాలనే తపన,
ఆమెను చేరాలని ఆరాటం,
తల్లి చల్లని ఒడిలో సేదతీరాలనే కోరిక

ఆమె లేని నా జీవితంలో –
కల్గిన కష్టాల్ని విన్పించి –
ఆమె అమృత హస్తాల మధ్య
తృప్తి పొందాలనే ఆశ.

ఆమె తేనె పలుకులోని తియ్యదనాన్ని –
అనుభవిస్తూ, జీవితం చాలిచాలనే ఊహ.

అమ్మ – అమ్మ అనే పిలుపు
నా అధరాల నడుమ
ఆనందంగా ఉచ్ఛరించాలనే ఉబలాటం.
అమ్మ – అమ్మ – అమ్మ.

– రమణీజయకుమార్.

మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స వారి
* మాస్టర్ * ఫాంటెక్స
ఫైన్ బనియన్లనే వాడండి
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

పరంధామయ్య, యిరుగుపొరుగు అమ్మలక్కలు కూడా వచ్చిచేరారు.

ఏంటి నాన్నా! ఏంజరిగింది. ఎవర్ని గురించి నువ్వనేది?

అదేనమ్మా! మొన్న వొచ్చాడుచూడు రాంబాబని.

ఆ...

ఆ రాంబాబుకు కుష్టురోగమట. వాడి తండ్రీ తాత ఆరోగంతోనే చచ్చారట. యీ రోజు బస్‌స్టాండ్లో వాళ్ళవూరి మనిషికన్పించి యీ విషయం చెప్పాడు. అతను చెపిన్పింది ఎంతవరకు నిజమో అని అనుమానిస్తుండగానే, యింకొక తను కూడా అదే చెప్పాడు. చూశావా! ఆదర్శాల ముసుగులో నీ నెత్తిన, నా నెత్తిన ముసుగేయించాలని చూశాడా రాంబాబు. రాబోయే ఆపదను ముందుగానే తెలుసుకోగలిగానన్న ఆనందం, పరంధామయ్య కళ్ళలో.

నేనప్పుడే అనుకున్నానండీ అన్నయ్యగారూ! పెద్దమనుషులు లేకుండా వచ్చి, కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటానన్నాడంటే, వాడేదో తొప్పుడుగాడైనా కావాలి. లేదా, జబ్బు మనిషన్నా కావాలి అని నేనానాడే అనుకున్నాను, ఓమీనాక్షీ-

ఆ ముఖం మీద మచ్చ అదేనని నాకారోజే అన్పించింది. అయినా నాకెందుకని వూరుకున్నాను. కుర్రాడికి కుష్టురోగమన్నమాట, బుగ్గలు నొక్కుకుందో ఒక వనజాక్షి.

రాంబాబుకు 'కుష్టురోగం' అని ప్రచారమైపోయింది గాలి కంటే వేగంగా. శారద కీవిషయం నమ్మశక్యంగా లేదు. ఆమె అంతరాత్మ అది నిజం కాదని ఘోషిస్తోంది. కానీ పుకార్ల రొద ముందు ఆమె అంతరాత్మ మూగపోయింది.

* * *

ఆ రాంబాబు! అందంగా! ఆరోగ్యంగా యిప్పుడు తన ఎదుట!

శారదగారూ! యిలా రోడ్డుమీద మాట్లాడ్డం బాగుండదు. రండి ఏదైనా హోటల్లోకి వెళ్దాం. అని ఓ హోటల్లోకి దారి తీశాడు రాంబాబు.

అతన్ని అవసరించింది శారద.

రాంబాబు సర్వర్ కేదో చెబుతున్నాడు. అతన్నే చూస్తోంది శారద. మామూలు దుస్తుల్లోనే అయినా హుందాగా వున్నాడు. అనుకుంది.

(సశేషం)



Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugasa Mudali Street, Madras-600 079.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.